సైన్స్ కళాశాలలో సంక్రాంతి ఫెస్ట్

సుల్తాన్‌బజార్, జనవరి 12: సైఫాబాద్ సైన్స్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగను పుస్కరించుకొని కల్చరల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలలో భాగంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, హాస్టల్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మీనాక్షి, సెల్ఫ ఫైనాన్స్ కోఆర్డి నేటర్ డాక్టర్ ఎం వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రొగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, అరవింద్‌తో కలిసి భోగి మంటలను వెలిగించి సంక్రాంతిని సంబురాలు జరుపుకున్నారు.

చైనా మాంజా విక్రయం యువకుడిపై కేసు

కాచిగూడ,జనవరి 12: నిషేదిత చైనా మాంజాను అమ్ముతున్న యువకుడిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై డి.సుభాశ్ కథనం ప్రకారం.. చెప్పల్‌బజార్ ప్రాంతానికి రాజేశ్‌జైన్ కుమారుడు జతిన్‌జైన్(21)సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిషేదిత చైనా మాంజాను జతిన్‌జైన్ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నాడు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఇంటిపై కాచిగూడ పోలీసులు దాడి చేసి జతిన్‌జైన్ నుంచి 10 బిండళ్ల చైనా మాంజాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

గాంధీనగర్ వివేకాజ్యోతిసేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

యువత వివేకాందను స్ఫూర్తిగా తీసుకోవాలి

● దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు: ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్

అంబర్‌పేట/ముషీరాబాద్/చిక్కడపల్లి/గోల్నాక/కవాడిగూడ/సుల్తాన్‌బజార్/అబిడ్స్, జనవరి 12: యువత స్వామి వివేకాందను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్ పేర్కొన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో నిర్వహించిన వివేకానంద జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

☛ స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా శుక్రవారం గోల్నాక డివిజన్ గంగానగర్ నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవానికి బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై.. వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

☛ గాంధీనగర్ వివేకాజ్యోతి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సేవా సమితి అధ్యక్షుడు దశరథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జయసింహ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, సాయి సెక్యూరిటీ అధినేత స్వామి, బీజేపీ నాయకులు రత్నసాయి చంద్, నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, ఆనంద్ పాల్గొన్నారు.

☛ రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు ఏడెల్లి బాలు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరిగాయి. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్‌లు పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఫాతిమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓల్డ్ నల్లకుంట పాతరామాలయం వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి వేడుకలను జరిపారు. కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమారమేశ్‌యాదవ్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

☛ గోల్నాక డివిజన్ గంగానగర్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ హాజరై.. వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

☛ విద్యానగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాంచందర్, వివేకానంద కాలేజ్ ప్రిన్సిపాల్ జి.సుకన్య, కల్చరల్ కమిటీ కన్వీనర్ ముక్తావాణి పాల్గొని వివేకానందుడి చిత్ర పటానికి నివాళులర్పించారు.

☛ శివంరోడ్డులో జరిగిన వివేకానంద జయంతి వేడుకల్లో ఓయూ ట్రాఫిక్ సీఐ సి.నాగరాజు, ఎస్ఐ దేవదాస్, ఎఎస్ఐ మౌలాలి పాల్గొని వివేకానందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

☛ ట్యాంక్‌బండ్‌పై గల స్వామి వివేకానంద విగ్రహానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞశర్మతో కలిసి తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎ.ప్రభాకర్, శివరాజ్, సీహెచ్ శ్రీనివాస్, శంకర్, వై. శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

☛ మాసబ్‌ట్యాంక్‌లోని కళాశాల ఆవరణలో శుక్రవారం స్వామి వివేకానంద చిత్రపటానికి సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రొగ్రామ్ ఆఫీసర్‌లు డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ అరవింద్, డాక్టర్ మీనాక్షిలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

☛ ఉస్మానియా దవాఖానలో బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో -1 డాక్టర్ శేషాద్రి, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ పాండు నాయక్, ఆర్ఎంవోలు పాల్గొన్నారు.

☛ స్వామి వివేకానంద జయంతి వేడుకలను గోషామహల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నటరాజ్ నాందారి ఆధ్వర్యంలో గోడేకిఖబర్ తెలుగు తల్లి విగ్రహం వద్ద నిర్వహించారు.

పురస్కారాలు అందజేస్తున్న పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

స్ఫూర్తి అవార్డుల ప్రదానోత్సవం

ముషీరాబాద్, జనవరి12: వేదహిత ఫౌండేషన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా వివేకానందుని జీవిత చరిత్రపై కవి సమ్మేళనం, వివిధ రంగాల ప్రముఖులకు స్ఫూర్తి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ వేడుకల్లో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా పాల్గొని పలువురికి పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా, నరసింహారాజు, అజయ్ రాజ్, చెన్నయ్య, అరుణజ్యోతి, చక్రధర్, విజయలక్ష్మి, మౌనిక, రామచందర్‌రావు, రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలో వివేకానందా జయంతి సదర్భంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. లిటరరీ సాంస్కృతిక క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద స్ఫూర్తితో 'జాతీయ నిర్మాణంలో యువత పాత్ర'అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. భావని ప్రతిభను చాటిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

– చిక్కడపల్లి, జనవరి12

పండుగ పూట పేదలు పస్తులు ఉండొద్దని..

నఫీజ్ రెసిడెన్సీ రమణాచారి కార్యాలయంలో నిత్యావసర సరుకులతో కూడిన కేవీఆర్ కిట్లను శుక్రవారం బ్రాహ్మణ వాహిని మహిళా సభ్యులకు విశ్రాంత ఐఏఎస్ అధికారి డా.కేవీ రమణాచారి దంపతులు పంపిణీ చేశారు. దాతలు వసుంధర, భరత్, పార్థసారథి, రమేశ్‌ల సహకారంతో పండుగ పూట పేదలు పస్తులు ఉండకూడదని కిట్లను అందజేశామన్నారు. – తెలుగు యూనివర్సిటీ, జనవరి 12

నుమాయిష్‌లో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ స్టాల్

నాంపల్లిలోని ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ అటవీ శాఖ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను శుక్రవారం అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం. డోబ్రియాల్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ యుటిలైజేషన్ అధికారి డీవీ రెడ్డితో పాటు అధికారులు సువర్ణ, ప్రియాంక వర్గీస్, సైదులు, ఎం.జోజి పాల్గొన్నారు. – అబిడ్స్, జనవరి 12

పోరు గర్జన సభ కరపత్రాల ఆవిష్కరణ

ఫిబ్రవరి 29న పోరు గర్జన సభ నిర్వహించనున్నట్లు ఎంఆర్‌పీఎస్ కోర్ కమిటీ సభ్యుడు బంగారు శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరి వెంకట్ తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో పోరు గర్జన కరపత్రాలను ఆవిష్కరించారు. – ముషీరాబాద్, జనవరి 12

పేదల సంక్షేమం కోసమే కేంద్ర పథకాలు

'వికసిత భారత్ సంకల్ప యాత్ర'లో కేంద్ర మంత్రి ఆర్‌కే.సింగ్

కవాడిగూడ, జనవరి 12: కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలు దేశంలోని ప్రతి పేదోడి అభివృద్ధి సంక్షేమం కోసమేనని కేంద్ర విద్యుత్, నూతన పునరుత్పాదక ఇందన శాఖా మంత్రి ఆర్‌కే.సింగ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవాడిగూడలోని భీమా మైదాన్ వాంబే కాలనీలో వికసిత భారత్ సంకల్ప యాత్రకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో కూడిన బ్రోచర్, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార శాఖ అధికారి బాలకృష్ణ, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ డెబాషిష్ మిత్ర, సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఏజీఎం హరిబాబు, కవాడిగూడ డివిజన కార్పొరేటర్ రచనశ్రీ, ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రాజు, కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్‌బాబు, ఎ. ప్రభాకర్, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా.. సమాచారం ఇవ్వండి

కాచిగూడ/అబిడ్స్, జనవరి 12: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్తున్న ప్రజలు దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ నబిగారి రామలక్ష్మణరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగకు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే కాచిగూడ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఇంటి డోరుకు మల్టి పుల్ సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని, ఇంట్లో బంగారం వంటి విలువైన వస్తువులు డబ్బు లు ఉంచకుండా బ్యాంక్ లాకర్లో పెట్టాలని కోరారు. బస్తీ, కాలనీల్లో వాచ్‌మెన్ ఉన్న అపార్ట్‌మెంట్‌లోకి పరిచయం లేని అపరిచిత వ్యక్తులు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు ఊరికి వెళ్లాల్సి వస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అం దిస్తే వారి ఇంటికి తగిన రక్షణ కల్పిస్తామని సీఐ తెలిపారు. ఎవరైతే తమ చిరునామాను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేయిస్తారో ఆయా ప్రాంతాలలో రాత్రి సమయాల్లో ఫికెటింగ్ టైంను పెంచుతామని, దానికి తోడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహాయం కోసం 8712660540లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సుభాశ్, రవి కుమార్, నరేశ్ పాల్గొన్నారు.

☛ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నగరం నుంచి గ్రామాలకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ నరసింహరాజు ప్రజలకు సూచించారు. పండుగ సందర్భంగా ఇండ్లకు తాళాలు వేసి గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఉండే విలువైన బంగారు నగలు, నగదు బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలని సూచించారు. ఇంట్లో బల్బు వెలిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల నిఘా పెంచుతామని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

గంగపుత్రులు సంఘటితంగా మందుకు సాగాలి

చిక్కడపల్లి, జనవరి 12 : గంగపుత్రులందరూ సంఘటితంగా ముందుకు సాగాలని పలువురు గంగపుత్ర సంఘం నాయకులు పేర్కొన్నారు. చిక్కడపల్లి గంగపుత్రం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం గాంధీనగర్‌లోని సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సంఘం సలహాదారులు జయేంద్రబాబు, బంగారు సంపత్‌కుమార్, పాక జ్ఞానేశ్వరి దేవి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబు, నాయకులు నరసింహ, వినోద్, వెంకటేశ్, పి.యాదగిరి, పి.రాజ్‌కుమార్, శంకర్, రాజు, సుజాత,ధనలక్ష్మి, సుమలత, పాల్గొన్నారు.

మందుల కుల సంఘం అధ్యక్షుడిగా కార్తీక్‌కుమార్

చిక్కడపల్లి, జనవరి 12: రాష్ట్ర మందుల కుల సంఘ యువజన విభాగం అధ్యక్షుడిగా ఒంటెద్దు కార్తీక్‌కుమార్ ఎన్నియ్యారు. శుక్రవారం సందరయ్య కేంద్రంలో మందుల కుల సంఘం యువ సమ్మేళనం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, ప్రధాన కార్యదర్శి వివేకానంద సమక్షంలో కార్తీక్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి

కాచిగూడ, జనవరి 12: అఖిల భారత ఈపీఎఫ్-95 పెన్షనర్స్ ఆధ్వర్యంలో పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బర్కత్‌పుర ఈపీఎఫ్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. పెన్షన్‌దారులకు రూ.7,500లతో పాటు కరువుభత్యం, ఉచిత వైద్య సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ ప్రతినిధులు బర్కత్‌పుర ఈపీఎఫ్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

కళాశాల వార్షికోత్సవం

కాచిగూడ, జనవరి 12: శ్యామలా దేవి జూనియర్ కళాశాల వార్షికోత్సవాలు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. కళాశాల కోశాధికారి బి.ఆనందగౌరి, కార్యదర్శి నివేదితకుమార్, ప్రిన్సిపాల్ హేమమాలిని, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, జనవరి 12: చిక్కడపల్లి, టూరి స్టు హోటల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉ.10 నుంచి మ.1 గంట వరకు.. ఆర్టీసీ క్రాస్‌రోడ్, బావర్చి హోటల్, ఓడియన్ థియేటర్, ఎస్‌బీఐ ప్రాంతాల్లో, మ. 2 నుంచి 5 గంటల వరకు రాజరాజేశ్వరీ అపార్టుమెంట్, బద్రుకా కాలేజ్, ప్రతిమా హస్పిటల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

ఉస్మానియాలో రోగుల క్యారియర్ వాహనం

ఉస్మానియా దవాఖానకు వచ్చే పేద రోగుల కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ తెలిపారు. వీల్‌ఛైర్లు,స్ట్రెచర్లు అందుబాటులో లేని సమయంలో రోగులు ఇబ్బందులు పడ వద్దనే ఉద్దేశంతో క్యారియర్ వాహనాన్ని ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ఓపీ నుంచి వివిధ బ్లాకులకు ఈ వాహనం ద్వారా రోగులు వెళ్ల వచ్చ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, జనవరి 12

ఇందిరాపార్కు అభివృద్ధికి పాటుపడాలి

ఇందిరాపార్కును సందర్శించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, జనవరి 12: ఇందిరాపార్కులో జరిగే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఉద్యానవన శాఖాధికారులు, వాకర్స్ సమన్వయంతో పనిచేసి ఇందిరాపార్కు అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఇటీవల ఇందిరాపార్కులో కొంతమంది వాకర్స్ అసోసియేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని ప్రస్తుత వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కొంతమంది వాకర్స్‌కు జరుగుతున్న గొడవ నేపథ్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఇందిరాపార్కు వాకర్స్‌తో పాటు, పార్కు డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్ సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ముఠా జై సింహ, ఆర్. రాజేశ్, రాంచందర్ పాల్గొన్నారు.

☛ శుక్రవారం భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు అక్లక్ హుస్సేన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే గోపాల్ హాజరై ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థన నిర్వహించారు. నాయకులు అజీజ్‌పాషా, చాంద్ పాషా, అక్బర్ అలీ, జునేద్ బాగ్దాది, జావేద్ అలీ, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మెహిదీపట్నం జనవరి 12: కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో నిర్మిస్తున్న బాక్స్‌టైప్ డ్రైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. రూ. 65 లక్షల నిధులతో ఎన్ఎఫ్‌సీ కాలనీ నుంచి హకీంపేట్ వరకు నిర్మిస్తున్న బాక్స్ టైప్ డ్రైన్‌తో ముంపు సమస్యలు తప్పుతాయని ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పేర్కొన్నారు.

☛ నాంపల్లి నియోజకవర్గం విజయ్ నగర్ కాలనీ డివిజన్ హుమాయూన్‌నగర్‌లో శుక్రవారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ముక్రం అలీ సిద్ధికి ఎమ్మెల్యేకు బస్తీల్లో సమస్యలను వివరించి వాటి ని పరిష్కరించాలని కోరారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

అంబర్‌పేట/ ముషీరాబాద్/ కాచిగూడ/ గోల్నాక, జనవరి 12: అఖిలభారత సగర మహాసభ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించినట్లుగా నగర మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాల్గొన్న ప్రతి మహిళకు చీరెను కానుకగా అందజేశారు. మహాసభ అధ్యక్షుడు విజయేంద్రసాగర్, ప్రధాన కార్యదర్శి హనుమాన్ సాగర్ పాల్గొన్నారు. రాంనగర్ కాకతీయ హైస్కూల్, బాకారం రెడ్ కాన్వెంట్ స్కూల్‌లో శుక్రవారం ముగ్గు ల పోటీలు జరిగాయి. కాకతీయ స్కూల్ డైరెక్టర్ గోక నవీన్, ప్రిన్సిపాల్ రామరాజు బల్వంతరావు, రెడ్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ రఘు, అరుణ పాల్గొన్నారు.

☛ బర్కత్‌పుర ఆర్టీసీ డిపోలో శుక్రవారం మహిళలు ముగ్గులను వేసి ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బర్కత్‌పుర డిపో మేనేజర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

☛ అంబర్‌పేట డివిజన్ బాపునగర్ ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు శుక్రవారం నిర్వహించారు.

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న కాకతీయ హైస్కూల్ విద్యార్థులు

PUBLIC NOTICE

The General public is hereby informed that our clients **Sri PRADEEP JAIN** S/o Shantilal Jain, and **Smt SANGEETA JAIN** W/o. Sri Pradeep Jain R/o Hyderabad, T.S. are jointly entered into an Agreement of Sale on Dated. **15-12-2023** intend to Purchase the House Bearing Municipal No. 4-1-687, Consisting of Ground Floor and First Floor admeasuring 116 Sq. Yards, equivalent to 96.98 Sq.mtrs., Situated at Jambagh, Hyderabad, T.S. (PTI No.1080402047) and bounded by NORTH: Neighbour's House No. 4-1-686, SOUTH: Neighbour's House No. 4-1-688, EAST: Neighbour's House No. 4-1-643,WEST: Road, with **Smt SUDDALA SUMA** W/o Sri S. Praveen Kumar, and **Sri SUDDALA VENKAT** S/o. Sri S. Praveen Kumar Both are R/o H.No. 2-3-63/C, Pan Chourastha, Mahbubnagar-509001, T.S.and paid substantial amount towards earnest money as a part of sale consideration.
Any person/s having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within **SEVEN DAYS** from this date failing which our clients shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.

M/s. M.S. REDDY LAW FIRM
METTU SRINIVAS REDDY
METTU BHASKER
Advocates
5-1-574/ABCD, Bank Street, Koti, Troop Bazar, Hyderabad.T.S.
Cell No. 8328574800, 9948093330

PUBLIC NOTICE

The General public is hereby informed that our clients **Sri PRADEEP JAIN** S/o. Shantilal Jain, and **Smt SANGEETA JAIN** W/o. Sri Pradeep Jain R/o Hyderabad, T.S. are jointly entered into an Agreement of Sale on Dated. **15-12-2023** intend to Purchase the House Property Bearing Municipal No. 4-1-688, (Consisting of Ground and First Floors) admeasuring 143 Sq.Yards, equivalent to 120 Sq.mtrs., Situated at Jambagh, Hyderabad, T.S.(**PTI No.1080402048**) and bounded by NORTH: H.No. 4-1-687, SOUTH: 3'-0" Private Lane, EAST: H.No.4-1-675, WEST: Common Road and Compound Wall of H.No.4-1-690 with **Sri AKULA ARUN KUMAR** S/o. Late Sri Akula Satyanarayana, and **Smt AKULA ARCHANA** W/o Sri Akula Arun Kumar Both are R/o. H.No. 5-1-133, Jambagh, Poosalbasthi, Jambagh, Hyd, T.S. and paid substantial amount towards earnest money as a part of sale consideration.
Any person/s having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within **SEVEN DAYS** from this date failing which our clients shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.

M/s. M.S.REDDY LAW FIRM
METTU SRINIVAS REDDY
METTU BHASKER
Advocates
5-1-574/ABCD, Bank Street, Koti, Troop Bazar, Hyderabad.T.S.
Cell No.8328574800, 9948093330

టీఎన్జీవో నగర శాఖ ఎన్నికలపై దుష్ప్రచారాన్ని ఆపాలి

సుల్తాన్‌బజార్, జనవరి 12: టీఎన్జీవో నగర శాఖ ఎన్నికలపై దుష్ప్రచారాన్ని ఆపాలని నగర శాఖ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కట్కూరి